సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 14 నవంబర్ 2023 పేజీలు 8

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## ఆత్మీయ సమ్మేళనాలు కార్నర్ మీటింగులో పాల్గొన్న షబ్బీర్ అలీ

నిజామాబాద్, నవంబర్13(సూర్య న్యూస్)నిజామాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీ పథకాలను తీసుకువెళ్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మాజీ మంత్రి నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పట్టణంలో ఆత్మీయ సమ్మేళనాలు కార్నర్ మీటింగులు నిర్వహించారు నాగారంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఎన్నికలు దొరల తెలంగాణకు, ప్రజా తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు.

తెలంగాణ ప్రజల సొమ్మును కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇసుక ల్యాండ్, కాంట్రాక్టర్ ఏ దందాలో చూసినా కేసీఆర్ కుటుంబం ఎమ్మెల్యే ల దోపిడీ కనిపిస్తుందని చెప్పారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెలా మహిళలకు రూ. 2500 అందిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. గృహ జ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు.తెలంగాణలో దొరలపాలనను




సాగనంపి. ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు.ప్రత్యేక తెలంగాణలో ప్రజల గొంతు వినిపించుకోవచ్చు అనుకున్నాంకానీ వినిపించే గొంతులను దొరల పాలన లో అణచివేస్తున్నారన్నారు. తెలంగాణలో ప్రజల రాజ్యం నడవాలని సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని, సోనియమ్మ ఆకాంక్ష దొరల తెలంగాణ కాదని చెప్పారు. తెలంగాణ ఒకే కుటుంబం చేతిలో బందీ అయిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి రాగానే వారు చేసిన అవినీతి అంతా కక్కిస్తామన్నారు.ఆర్ఎస్. బిజెపి. ఎన్నికల్లో గెలిస్తే ఏం చేస్తామో చెప్పకుండా . నీవెంత దోచుకున్నావు నువ్వు ఎంత సంపాదించుకున్నావో చెప్పు అంటూ సవాలు ప్రతి సవాలు విసురుకుంటూ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజల దృష్టిని మళ్లించాలని చూస్తున్నారు ఈ కార్యక్రమంలో. కేశవ వేణు. ధర్మపురి సంజయ్. రత్నాకర్. నజీబ్ అలి. జావిద్ అక్రమ్. అబ్దుల్ ఎజాస్. షాదాబ్ హుస్సేన్. అబ్దుల్ ముఖిం. ఇర్ఫాన్అలీ.మోయిన్ .గౌస్.అన్వర్. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## జోరు జోరుగా సాగుతున్న ప్రచారం...

# వారు వన్ సైడే అంటున్న ప్రజానికం...







### మోసపోతే గోస పడతాం...

### కాంగ్రెస్, బీజేపీని నమ్మితే మోసపోతం

### ఇందల్వాయి మండలంలో ప్రచార ప్రజా ఆశీర్వాద యాత్ర విజయవంతం..

### బాజిరెడ్డికి అడుగడుగున బ్రహ్మరథం పట్టిన ప్రజలు

నిజామాబాద్, నవంబర్13(సూర్య న్యూస్)నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరుగా సాగుతున్నది. రూరల్ నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ఊరూరా తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని, అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు.10 సంవత్సరాల్లో చేసిన ప్రగతి పనులు, ప్రజా సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల్లోకి వెళు తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పలువురు కాంగ్రెస్ బిజెపి మరియు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతూ మద్దతు తెలుపుతున్నారు..

గ్రామ గ్రామాన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రజానీకం సైతం అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నది.. లిదీంట్లో భాగంగా నేడుఇందల్వాయి మండలం మల్లాపూర్, లోలం ఎల్లారెడ్డిపల్లి,అన్సన్ పల్లి, జీకే తండా, డోన్కల్, గౌరారం,లింగ పుర్, కేకే తాండ, వెంగల్ పాడ్ తాండ,తిర్మన్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు.లి ప్రతి గ్రామ గ్రామాన మంగళ హారతులతో బోనాలతో ఘన స్వాగతం పలికిన గ్రామ మహిళలు ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెల్కొంది కెసిఆర్ గారి నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గారు మాట్లాడుతూ...సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు,కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే, 50 ఏండ్లపాటు మనల్ని అరిగోస పెట్టిన కాంగ్రెస్ పార్టీని ఏ ఒక్కరూ నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీని బోధపెడుధం ప్రతిపక్ష కల్లబొల్లి మాటలు నమోదు, రాబోయే రోజుల్లో, ఎలక్షన్ తర్వాత ప్రతి ఒక్కరికి పెన్షన్, విడతలవారీగా 5 వేలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచనుంది, రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇలా చెప్పుకుంటూ పోతే 365 సంక్షేమ పథకాలు అమలు చేసింది రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కడాకు నోటు లెక్క... చిల్లర కోసం వంగితే.. కడకు నోటు పడిపోతుంది. చిల్లర మనకు అవసరమా..? ప్రజలు ఆలోచించాలి..? బాజిరెడ్డి అనే వ్యక్తి ప్రజల మనిషి... ప్రజల కోసం అనునిత్యం 24 గంటలు పని చేసే వ్యక్తి కావాలా... మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే.. పనిచేయని పనికిమాలిన ప్రతిపక్ష నాయకులు కావాలా...? గ్రామాల్లో వచ్చే ప్రతిపక్ష నాయకులను నిదియ్యండి.. ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే.10ఏండ్లుగా అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి

మిగతా 2వ పేజీ లో...

## జోరు జోరుగా సాగుతున్న ప్రచారం...

## వారు వన్ సైడే అంటున్న ప్రజానికం...

భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయని, ఒకప్పుడు గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదు, తాగడానికే నీళ్లు ఉండేవి కాదు, పశువులకు గడ్డి కూడా దొరకపోయేదని.. ఇప్పుడూ ఏ గ్రామంలో చూసిన పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులతో కళకళలాడుతున్నాయని గుర్తు చేశారు. గ్రామాల్లో పెద్దఎత్తున సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దయవల్ల మంత్రి పదవి వస్తుందని ఆయన పేర్కొన్నారు అనంతరం ఇంకా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ , జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఉమ్మడి జిల్లాలో డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ ,మండల ఎంపీపీ రమేష్ నాయక్ జడ్పిటిసి సుమనారెడ్డి, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, మండల అధ్యక్షులు దాసుగారు, మరియు టిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు కార్యకర్తలు సీనియర్ నాయకులు మహిళలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## ఉప్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక




బాల్కొండ , నవంబర్ 13(సూర్య న్యూస్)కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బద్దం రమేష్ రెడ్డి , కొమ్ముల రాజేశ్వర్ (ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ సిడిసి చైర్మన్) సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆకుల లలిత రాఘవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు..



ఇందూరు, నవంబర్ 13 (సూర్యా న్యూస్)నిజామాబాద్ పట్టణంలో మారుతి నగర్ కాంగ్రెస్ ఆఫీసులో మాజీ మంత్రివర్యులు, నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ %మీూా% అభ్యర్థి షబ్బీర్ అలీ నివాసంలో మాజీ %మీూా ఒ మీాజ% ఆకుల లలిత రాఘవేందర్ ఆధ్వర్యంలో కంటేశ్వర్ ముదిరాజ్ సంఘం సభ్యులు, చంద్రశేఖర్ కాలనీ మైనార్టీ మహిళలు, ఎల్లమ్మ గుట్ట మున్నూరు కాపు సభ్యులు, బ్యాంకు రిటైర్డ్ అధికారులు, మొత్తం 200 మంది కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపు ధ్యేయంగా పార్టీలో చేరడం జరిగింది

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**- పార్టీ శ్రేణుల్లో పెరిగిన జోష్.**

**- కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి షిండే.**

పిట్లం,నవంబర్13,(సూర్య మేజర్ న్యూస్) మండల పరిధిలోని చిల్లర్గి గ్రామానికి చెందిన 30మంది గ్రామస్థులను జుక్కల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హన్మంత్ షిండే పార్టీ కండువాను కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారాస ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు.నిరుపేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన పథకాలు అమలు పరుస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితవిజయ్,మండల అధ్యక్షడు వాసారి రమేష్,వైస్ ఎంపిపి లక్ష్మారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ సాయిరెడ్డి,సీనియర్ నాయకులు అన్నారం వెంకట్



రాంరెడ్డి,చిల్లర్గి గ్రామ సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్ ముల్తానీ,మండల పట్టణ అధ్యక్షుడు రవిచంద్ర,యూత్ అధ్యక్షుడు వేణుమాధవ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,నూమాన్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3వ తేదీన బిగాల అండర్ గ్రౌండ్ కి వెళ్ళిపోతారు:బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ ,నవంబర్ 13 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలోని మార్వడి గల్లి బీజేపీ అభ్యర్థి సూర్యనారాయణ నివాసం వద్ద ఉదయం ఉద్రికత వాతావరణం నెలకొంది,ఇచ్చిన టైం మాట ప్రకారం 10 గంటల కు ఇంటి నుంచి బయలేదురుతుండగ పోలీసులు ఎన్నికల కోడ్ ఉందని అడ్డుకొని నోటీసులు ఇచ్చారు.కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. దానితరువాత బీజేపీ జిల్లా కార్యాలయం లో బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి బిగాల పై తీవ్ర స్థాయి లో మండిపడ్డారు.ఈ సందర్భంగా దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. బిగాల అవినీతి బండారం బాధితులే చేప్తున్నారు,నోటీసులు అడ్డం పెట్టుకొనే సవాలు కు రాలేద లేక వచ్చేంత దైర్యం లేదా, అవినీతి లో రాష్ట్రం లో మొదటి స్థానం అర్బన్ నియోజకవర్గం కళభారతి స్థలాన్ని ఎందుకు మార్చావు,కళ్యాణ లక్ష్మి డబ్బులు ఎప్పుడు వస్తున్నాయో ప్రజలని అడుగుదాం,రా కొత్త పెన్షన్ ఇప్పటికి ఇవ్వలేదు.బైపాస్ రోడ్డు లోని ఒక 3240 సర్వే నెంబర్ నీ 3248 మార్చుకోలేదా.15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఓ బిల్డార్ వీళ్ళ బాధను తట్టుకోలేక పని ఆపేశాడు,డెలివలపమెంట్ అంటూ చేప్పినా అవినీతి గురించి చెప్పవా,నీ అవినీతి నిజామాబాదు ప్రజల ముందు కనిపిస్తుంది.నీ అవినీతి చిట్టా రోజుకు ఒకటి బయట పెడుతా ఇప్పటికైనా చర్చకు సిద్ధం నీ తాటాకు చెప్పడులకు ఎవరు భయపడరు,నేను నా జీవితం లో అవినీతి తో కూడిన ఒక్క రూపాయి సంపాదించలేదు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్ 100%%+ూ% పన్నుల రూపం లో కడుతా నగరం లో నీ కబ్జాలకు అంతే లేదు, ఎన్నికల కోడ్ ఉన్న క్యాంపు ఆఫీస్ నీ ఎందుకు వాడుకుంటున్నావ్,నీ అహకారం ఈ ఎమ్మెల్యే ఎన్నికలలో 3 స్థానం దక్కెట్టు ప్రయత్నామ్ చెయ్యి,ప్రజలు నీకు ఇంటికి పంపడం ఖాయం. అండర్ గ్రౌండ్ పనులు పూర్తి చేయక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు.మళ్ళీ సవాలు విసురుతున్న నీకు దమ్ముంటే నేను ఆధారాలతో వస్తాను, నువ్వే ఎక్కడికి రమ్మంటావో చేప్పు నేనే వస్తా అన్నారు. అంతే కానీ నీ మాయమాటలు ప్రజలకు తెలుసు అన్నారు. ఎవరో రాసిచింది చదవడం కాదు,దాని మీద అవగాహనా ఉండాలి అన్నారు,డిసెంబర్ 3 వ తారీఖున నీ 3అక్షరాలా పదం కు స్వస్తి పలుకుతారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఫ్లోర్ లీడర్ గోపిడి ప్రవంతి రెడ్డి, అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు,ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్,మాస్టర్ శంకర్,ఎర్రం సుదీర్,మెట్టు విజయ్,బంటు వైష్ణవి రాము,ఇప్పకాయల సుమిత్ర కిషోర్,ఇల్లేందుల మమతా ప్రభాకర్,బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో వివరిస్తూ ఇంటింట ప్రచారం



ఖస్త్ర%మాచారెడ్డి సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నునవాత్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మాజీ మంత్రి షబ్బీర్ అలీ గారి నాయకత్వంలో చేయి గుర్తుకు ఓటేసి రేవంత్ రెడ్డిని కామారెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లకు తెలియజేస్తూ ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నౌసీలాల్ నాయక్ గ్రామ అధ్యక్షులు రాజలింగం వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమచంద్రం మండల ఉపాధ్యక్షులు బట్ట దేవయ్య మెతుకు రవి యూత్ అధ్యక్షులు యుగంధర్ సీనియర్ నాయకులు నారాయణ భూమయ్య రాజయ్య నరసయ్య బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు

# బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ ఇంటీ ఇంటి ఎన్నికల ప్రచారం..



జూమాబాద్ ,నవంబర్ 13 (సూర్యా న్యూస్)కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్, బుడ్మీ, కొత్తబాద్, తిరుమలాపూర్, మొగలాన్ పల్లి, బోర్లమ్ క్యాంప్, బొర్లం ,జెకె తండా ఇబ్రహీంపేట్ గ్రామాలలో బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార సభలలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని నిధుల ద్వారా గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామం, హరితహారం, సీసీ రోడ్డు, ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయన్నారు. రైతులు పండించిన పంటలకు ఎమ్మెస్పీ ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలను తన పథకాలుగా చెప్పుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పేరిట కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నిజమైన లబ్దిదారులకు కాకుండా కేవలం తన అనుచరులకు కార్యకర్తలకు డబ్బులు కట్టబెట్టిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందన్నారు. పేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటివరకు ఇండ్ల పట్టాలు ఎందుకు అందివ్వలేదని ఆయన ప్రశ్నించారు, తాను బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలవగానే మొదట అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అందజేస్తానని, అలాగే నియోజకవర్గంలో 20వేల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభలు ఏర్పాటు చేసి నిజమైన పేదవారికి ఇండ్లను ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ పాలన చూశారని ఒకసారి బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొరబాబు, చిదుర సాయిలు, పైడిమల్ లక్ష్మీనారాయణ, మాధవ్, శంకర్ గౌడ్, గుడుగుట్ల శ్రీనివాస్, ముత్యాల సాయి బాబా, స్వామి యాదవ్,కోణాల గంగారెడ్డి, చీకట్ల రాజు,భూమరెడ్డి, సాయి రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రచారం

### - ఉమ్మడి మాచారెడ్డిలో పర్యటన

కామారెడ్డి, నవంబర్ 13, సూర్య :టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంగళవారం కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీతో కలిసి ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రచారానికి సంబంధించి షెడ్యూల్ ను ఆ పార్టీ నాయకులు విడుదల చేసారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ పోటీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి కేసీఆర్ ను బలంగా ఢీకొనేలా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పార్టీ అధిష్టానం బరిలో నిలిపిన విషయం తెలిసిందే. ఈ నెల 10 వ తేదీన కామారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో రేవంత్ రెడ్డి నామినేషన్ కూడా దాఖలు చేశారు. అదే రోజు ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బిసి డిక్లరేషన్ కూడా విడుదల చేసారు. అయితే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కామారెడ్డి నియోజకవర్గంలోని ఉమ్మడి మాచారెడ్డి మండలంలో ప్రచారంలో పాల్గొననున్నారు. సాయంత్రం 4 గంటలకు రెడ్డిపేట, 5 గంటలకు ఇసాయిపేట, 6 గంటలకు మాచారెడ్డి చౌరస్తా, 7 గంటలకు చుక్కాపూర్, 8 గంటలకు ఫరీద్ పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ కామారెడ్డిలో నామినేషన్ వేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో 50 లక్షలతో ఎమ్మెల్యేను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తూ పట్టుబడ్డ దొంగా నాపై పోటీ చేస్తాడట అంటూ చేసిన వ్యాఖ్యలపై బిసి డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై ఈడి, సిబిఐ విచారణకు సీఎం కేసీఆర్ లేఖ రాయాలని, విచారణకు తాను సిద్ధమని, కేసీఆర్ సిద్ధమా అని సవాల్ చేసారు. 24 గంటల్లో తన సవాలుపై స్పందించాలని లేకపోతే కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆ పార్టీ నుంచి ఎలాంటి కౌంటర్ ఇవ్వలేదు. అయితే రేపు నిర్వహించే ప్రచార కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన సవాల్ పై ఎలా స్పందిస్తారు.. అనేది వేచి చూడాలి. రేపటి ప్రచార కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధం చేస్తున్నారు. టీపీసీసీ చీఫ్ హోదాలో రాష్ట్రమంతా ప్రచారం నిర్వహించాల్సిన రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇక్కడ ప్రచారం చేస్తారా అనే అనుమానాలు ఇప్పటివరకు ఉండేవి. కామారెడ్డి నియోజకవర్గంలో కూడా ఆయన ప్రచారంలో పాల్గొంటారని ఈ కార్యక్రమం ద్వారా అనుమానాలకు తెరపడింది. నియోజకవర్గంలో ఉమ్మడి మండలాల వారిగా సమయాన్ని బట్టి రేవంత్ రెడ్డి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నట్టు సమాచారం.

# బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాలు అవినీతి మయం



### - బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 13, సూర్య :కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సోమవారంఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుడు నీతిమంతుడు అయితే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల నుండి డబ్బులు ఆశించరని, ఒక్క రూపాయి అవినీతి లేకుండా పని చేయించే బాధ్యత నాది అని ప్రజలకు భరోసా ఇచ్చారు. అధికార బీ ఆర్ ఎస్ పాలనలో అన్ని రంగాలు అవినీతిమయం అయ్యాయని అన్నారు. అవినీతిని పారదోలాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయ్యాలని విజ్ఞప్తి చేశారు.

## బి ఆర్ ఎస జీవన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించాలని నల్ల పోచమ్మకు మొక్కులు

### భారత జాగృతి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ఆర్మూర్, నవంబర్ 13 (సూర్యా న్యూస్)ఈనెల 30 వ జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆశన్న జీవన్ రెడ్డి మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని. భారత జాగృతి కన్వీనర్ మక్కల సాయినాథ్ ఆధ్వర్యంలో సోమవారం 100 బైక్లతో ర్యాలీగా నల్ల పోచమ్మ గుడి వద్దకు వెళ్లి. ఎమ్మెల్యేగా జీవన్ రెడ్డి మూడోసారి గెలుపు దిశగా దీవెనలు అందించాలని పూజలు నిర్వహించారు. అక్కడి మట్టిని ముడుపుగా కట్టారు. హ్యాట్రిక్ విజయం సాధించిన తర్వాత 101 కొబ్బరి కాయలతో మొక్కులు తీర్చుకుంటామని తెలిపారు . పురోహితులు ప్రత్యేక పూజలు చేసి అందించిన ప్రసాదాన్ని నియోజకవర్గ ఇంచార్జి ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి కి అందించారు. ఈ కార్యక్రమంలో %వీరా% పస్క నర్సయ్య..లింగగౌడ్ . సాయిలు, నాయుడు, సంజీవ్ , నవీన్. బుమేష్ , రాకేష్, శరత్ , నవీన్ , సాయికుమార్, ఆర్మూర్. మాక్లూర్. నందిపేట్. మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తండ్రిని హతమార్చిన తనయుడు ...



రుద్రూర్ , నవంబర్ 13 ( సూర్యా న్యూస్) రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన నక్క సాయిలు అలియాస్ (ఛత్రపతి) (30), అను వ్యక్తి (గూండ్ల) తన తండ్రి నక్క పోశెట్టి (45)ని హత్య చేశాడు. సిఐ జయేష్ రెడ్డి, ఎస్ఐ నీరేష్ తెలిపిన వివరాల ప్రకారం నక్క పోశెట్టి అప్పు డబ్బుల కోసం ఇంట్లో తరచూ గొడవలు చేస్తూ, పంచాయతీలు పెటడుతున్నాడాని, విసుగు చెందిన సాయిలు ఎలాగైనా తన తండ్రిని చంపాలని పథకం వేసి శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో నక్క సాయిలు తన తండ్రి పోశెట్టిని శాలువాతో గొంతు బిగించి హత్య చేసి, రుద్రూర్ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్ తో సంఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి, కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని వారు పేర్కొన్నారు.

## బిజెపి పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీ నాయకుల భారీ చేరికలు ,,

ఆర్మూర్,నవంబర్13(సూర్య న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నందిపేట్ మండల చౌడమ్మ కొండూర్ టిఆర్ఎస్ ఎంపీటీసీ. దాత్రిక రాజు. మాజీ ఉప సర్పంచ్ దేవిదాస్. మాజీ ఎంపీటీసీ గుండు జీవన్.గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ తోట్ల సాయన్న. యువత భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీని విడిచి బిజెపి పార్టీలో చేరారు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడు కార్యకర్త నా కుటుంబ సభ్యులేనని. నేను పోటీ చేస్తున్నది ప్రజాసేవ చేయడం లక్ష్యం దిశగా. పార్టీ నాయకులు కార్యకర్తలు భయభ్రాంతులకు గురికా వద్దని. నియోజకవర్గంలో బిజెపి పార్టీ జెండా ఎగురడం ఖాయమన్నారు. పార్టీలో పాత కొత్త అని తేడా లేకుండా అందరూ సైనికుల పనిచేయాలని. కేంద్ర ప్రభుత్వంఅమలు చేసిన ప్రజా పథకాలను ఇంటింటా ప్రచారం చేసి పువ్వు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీ తో గెలుపు దిశగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పెద్దోళ్ల గంగారెడ్డి. కంచెట్టి గంగాధర్. యామాద్రి భాస్కర్. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**.. భాజపా జుక్కల్ అభ్యర్థి అరుణతారా**



నిజాంసాగర్, నవంబర్ 13(సూర్య మేజర్‌న్యూస్): తాను భారతీయ జనతాపార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనకు మీ అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని భాజపా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరుణతారా మండలంలోని ఓటర్లను కోరారు. ఆమె సోమవారం నిజాంసాగర్ మండలంలోని నిజాంసాగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని అచ్చంపేట్, సుల్తాన్‌నగర్, హసన్‌పల్లి, మల్లూర్‌తాండా, మహ్మద్‌నగర్, గున్కుల్ ఆయా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణతారా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తెలంగాణకు కేంద్రం ఇస్తున్న నిధులను వివరిస్తూ కేంద్రం ఇస్తున్న నిధులను తమ నిధులుగా చెప్పుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపి నాయకులు స్వరూప, రాములుసేట్, శ్రీనివాస్‌రెడ్డి, నిజాంసాగర్ మండల పార్టీ అధ్యక్షుడు నరేష్, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక



బాన్సువాడ టౌన్, నవంబర్ 13(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామానికి బీజేపి వార్డు మెంబర్ విఠల్‌తో పాటు పలువురు బీజేపి నాయకులు కార్యకర్తలు సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి సమక్షంలో కోటగిరి మండలం హంగర్గ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి వారు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్





**.. వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న వైనం**

**.. భర్త గెలుపు కోసం భార్య**

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 13(సూర్య మేజర్‌న్యూస్): అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడడంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. నిన్న మొన్నటి వరకు బాన్సువాడ కాంగ్రెస్ టికెట్ ఎవరికి కేటాయిస్తారోనని సందిగ్ధత ఏర్పడిరది. ఎట్టకేలకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీంధర్‌రెడ్డికి కేటాయించడంతో ఆ పార్టీ నేతలు ప్రచారం ముమ్మరం చేశారు. పార్టీ టికెట్ కొరకు చివరి వరకు ప్రయత్నం చేసి భంగపడ్డ కాసులబాలరాజ్, అంబర్‌సింగ్‌లు మాత్రం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని నామినేషన్ దాఖలు చేశారు. టికెట్ రాక నిరాశకు గురైన కాసుల బాలరాజ్ ఆత్మహత్య యత్నం చేశారు. పార్టీ అదిష్ఠానం ఏమాత్రం కిందకు దిగకుండా రవీంధర్‌రెడ్డికే బీఫాం అందజేశారు. బాలరాజ్, అంబర్‌సింగ్‌ల మాట అలా ఉంచితే టికెట్ కొరకు ప్రయత్నాలు చేసిన ప్రతాప్‌సింగ్ రాథోడ్, యలమంచలి శ్రీనివాసరావు, ఇందూరు చంద్రశేఖర్, కూనిపూర్ రాజిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి లాంటి తదితర నేతలు అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని ఏనుగు వెంటే నడుస్తూ ప్రచారాలలో కాంగ్రెస్ గెలుపు కొరకు కృషిచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రవీంధర్‌రెడ్డి సాయిబాబా, తిరుమల తిరుపతి దేవస్థానాలలో పూజలు నిర్వహించి ప్రచారాలకు శ్రీకారం చుట్టారు. స్థానికేతరుడను కాను తాను కూడా స్థానికుడినే నియోజకవర్గంలోనే ఉంటానని ప్రమాణం కూడా చేసి ప్రచారాల్లో దూకుడు పెంచారు. కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతులను బుజ్జగించి మచ్చిక చేసుకుంటేనే, భరాస, బీజేపిలోని ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.

.. వ్యూహాత్మకంగా..

కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ తెచ్చుకున్న రవీంధర్‌రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోని నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ ఎక్కడెక్కడ అసమ్మతి ఉందో తెలుసుకుంటూ వారిని బుజ్జగింపు చర్యలు చేపట్టారు. భరాస, భాజపాలోని పలువురు నేతలను ఆయన కలుస్తూ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఆయా పార్టీలోని అసమ్మతలను కాంగ్రెస్‌లోకి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నారు. వచ్చేది కాంగ్రెస్, మీకు నేను అండగా అంటూ భరోసానిస్తున్నారు. ఇప్పటికే ఆయన నియోజకవర్గంలోని పలువురు నేతలతో సమావేశమయ్యారు. భరాస, భాజపాలలో ఉంటూ గుర్తింపులేని నేతలు, కార్యకర్తలను ఆయన సంప్రదింపులు జరుపుతూ వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు, నాయకులు ఒకటే, అందరికి సముచిత స్థానం ఉంటుందని వారిని ఉత్తేజ పరుస్తూ పార్టీ కండువాలు కప్పుతూ చేరిక చేసుకుంటున్నారు.

.. భర్త గెలుపు కోసం భార్య

కాంగ్రెస్ ప్రచారాలలో ఆ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి సతీమణి మంజుల చురుకుగా పాల్గొంటున్నారు. నియోజకవర్గంలోని ఆ పార్టీ ప్రధాన నేతలతో సమావేశమవుతూ, ఎక్కడ అసంతృప్తి ఉందో తెలుసుకుని దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. బీజేపి, భరోసలోని అసంతృప్తి నేతలు ఆయా పార్టీలలో, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వారి వివరాలు తెలుసుకుని సంప్రదింపులు జరుపుతున్నారు. పలువురు నేతల ఇళ్ళకు వెళ్ళి పార్టీలోకి ఆహ్వానిస్తూ రవీంధర్‌రెడ్డికి మద్దతు ఇవ్వలసిందిగా కోరుతున్నారు. గతంలో బీఆర్‌ఎస్‌లో చురుకైన పాత్ర పోషించి ప్రస్థుతం పార్టీకి దూరంగా ఉన్న వారిని గుర్తించి వారితో సమావేశమవుతున్నారు. ఈ రెండు రోజుల్లో ఆమె పలువురు నేతలతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించారు. బైరాపూర్‌లోని సీనియర్ నాయకుడు రమేష్‌ను, బాన్సువాడ నియోజకవర్గంలోని న్యాయవాది హన్మంతురావ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. వర్ని మండలం ఒడ్డేపల్లి గ్రామానికి చెందిన కుంకుమ దత్తు గతంలో బీఆర్‌ఎస్‌లో చురుకైన పాత్ర పోషించారు. గత కొంత కాలంగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. సోమవారం మంజుల వారి ఇంటికి వెళ్ళి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వర్నిలో పేరు, ప్రఖ్యాతలు ఉన్న నేమాన్ని వీర్రాజుతో ఆమె సంప్రదింపులు జరిపారు. ఇలా నియోజకవర్గంలోని ప్రధాన నేతలు, అసమ్మతి నేతలతో సంప్రదింపులు జరుపుతూనే ప్రచారం గావిస్తున్నారు. స్థానిక నేతలు యలమంచలి శ్రీనివాసరావు, రాథోడ్, రాజిరెడ్డి తదితరులు ఆమెకు ప్రచారంలో తోడ్పాటునందిస్తున్నారు.

## కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి

**.. భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి యెండల**



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 13(సూర్య మేజర్‌న్యూస్): కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం బాన్సువాడ మండలంలోని తాడ్కొల్, బుడ్మీ, కొత్తబాద్, తిరుమలాపూర్, మొగలాన్ పల్లి, బోర్లంక్యాంప్, బొర్లం, జెకె తండా, ఇబ్రహీంపేట్ గ్రామాలలో బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార సభలలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని నిధుల ద్వారా గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామం, హరితహారం, సీసీ రోడ్డు, ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయన్నారు. రైతులు పండిరచిన పంటలకు ఎమ్మెస్పీ ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలను తన పథకాలుగా చెప్పుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పేరిట కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నిజమైన లబ్ధిదారులకు కాకుండా కేవలం తన అనుచరులకు కార్యకర్తలకు డబ్బులు కట్టబెట్టిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందన్నారు. పేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటివరకు ఇండ్ల పట్టాలు ఎందుకు అందివ్వలేదని ఆయన ప్రశ్నించారు. తాను బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలవగానే మొదట అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అందజేస్తానని, అలాగే నియోజకవర్గంలో 20వేల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభలు ఏర్పాటు చేసి నిజమైన పేదవారికి ఇండ్లను ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ టిఆర్‌ఎస్ పార్టీ పాలన చూశారని ఒకసారి బిజెపి పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొరబాబు, చిదుర సాయిలు, పైడిమల్ లక్ష్మీనారాయణ, మాధవ్, శంకర్ గౌడ్, గుడుగుట్ల శ్రీనివాస్, ముత్యాల సాయిబాబా, స్వామి యాదవ్, కోణాల గంగారెడ్డి, చీకట్ల రాజు, భూమరెడ్డి, సాయిరెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును పరిశీలించిన అబ్జర్వర్



నిజామాబాద్, నవంబర్ 13 (సూర్య న్యూస్)రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును ఆ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు శక్తి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాల్కొండ, ఆర్మూర్ పట్టణాలతో పాటు మాక్లూర్, మదాపూర్ తదితర ప్రాంతాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిర్వహిస్తున్న తనిఖీలు, ఇతర కార్యకలాపాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, గట్టి నిఘా కొనసాగించాలని ఈ సందర్భంగా అబ్జర్వర్ సూచించారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు. ల

### రెండు నామినేషన్ల తిరస్కరణ...

భీమ్‌గల్ ,,నవంబర్13(సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గం నుండి అసెంబ్లీ స్థానానికి వివిధ పార్టీ లకు చెందిన 11 మంది అభ్యర్థులు 24 నామినేషన్ సెట్ల ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. నామినేషన్ ల స్వీకరణ కి గడువు ముగియడంతో సోమవారం ( ఈ నెల 13న ) పరిశీలన నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నామినేషన్ వేసిన అభ్యర్థుల్లో నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి కొండ రఘునాథ్, యుగ తులసి పార్టీ అభ్యర్థి యష్ పాల్ పన్నాల వేసిన నామినేషన్ లను తిరస్కరించడం జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిత్ర మిత్రా తెలిపారు. 11 మంది అభ్యర్థుల్లో నుండి ఇద్దరి నామినేషన్ లు తిరస్కరణ కు గురికాగా మిగిలిన తొమ్మిది మంది బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

లిబరిలో మిగిలిన అభ్యర్థులు..లి
ముత్యాల సునీల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ
వేముల ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్.
ఏలేటి అన్నపూర్ణమ్మ.. బీజేపీ.
పల్లికొండ నర్సయ్య.. బీఎస్పీ.
మంగళవారం భోజన్న.. డీఎస్పీ.
అబ్బగోని అశోక్ గౌడ్.. బహుజన లెఫ్ట్ పార్టీ.
గద్దె శ్రీనివాస్.. అలియేన్స్ డెమోక్రటిక్ రిఫర్మ్స్ పార్టీ.
చెట్ పల్లి శేఖర్. భారత చైతన్య యువజన పార్టీ.
ఈర్ల సాయిబాబా. ఇండిపెండెంట్.

### ప్రజా సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం.



రుద్రూర్ , నవంబర్ 13 (సూర్య న్యూస్) – గత తొమ్మిదిన్నర ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచిందని రుద్రూర్ మండల బీజేపీ నాయకులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను బిజెపి పార్టీని ఆదరించమని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు పర్యాయాలుగా బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే ఎన్నికల హామీలను మర్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి,దళిత బంధు పథకాలు ఊరుకొకరికి ఇద్దరికీ ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. అలాగే నిరుద్యోగులకు రూ.3 వేల జీవన భృతి అందజేస్తామని చెప్పి విస్మరించిందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపి పార్టీ మండల అధ్యక్షులు హరి కృష్ణ, సుధాకర్ గౌడ్, శంకర్ పటేల్, బిజేపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు బయపడకండి... అన్నపూర్ణమ్మ.



### ప్రభుత్వ పథకాలు తీసివేసే హక్కు ఎవరికీ లేదు : అన్నపూర్ణమ్మ

భీమ్‌గల్,నవంబర్13 (సూర్య న్యూస్)ప్రభుత్వ పథకాలు తీసి వేసే దమ్ము, ధైర్యం ఎవరికి లేదని బాల్కొండ నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమ్‌గల్ మండలం బాబానగర్, మెండోరా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీకి ఓటు వేయకుంటే పింఛన్, రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు రావని, ఉన్నవి కట్ చేస్తామని కొందరు గ్రామాల్లో బెదిరింపులకు గురి చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ఆరోపించారు .సోమవారం భీమ్‌గల్ మండలం బాబానగర్, మెండోరా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల బెదిరింపులకు ఎవరు బయపడవద్దన్నారు. మీరు వేసే ఓటు అత్యంత రహస్యంగా ఉంటుందని, ఎవరికీ తెలియదని తెలిపారు. ప్రభుత్వ పథకాలు తీసి వేసే దమ్ము ధైర్యం ఎవరికీ లేదన్నారు. బీజేపీ ని గెలిపిస్తే అర్హులందరికీ పింఛన్ లతో పాటు ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం అన్నారు. సర్కార్ వస్తే ప్రతి వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. బాల్కొండ నియోజకవర్గం లో అవినీతి, అక్రమాలు ఆపాలి అంటే బీజేపీ ని గెలిపించాలని కోరారు. బీజేపీ ని గెలిపిస్తే అర్హులందరికీ రేషన్ కార్డ్స్ ఇప్పిస్తానని చెప్పారు. గత పది ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీ నెరవేర్చని హామీలను మళ్ళీ గెలిపిస్తే ఇస్తామని చెప్పడాన్ని ప్రజలు ప్రశ్నించాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ కి చెందిన కమ్మర్ పల్లి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నల్ల మోహన్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ యాల్ల మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ నరేష్ మెండోరా మండలం వెల్గటూర్ ఉపసర్పంచ్ సోమ విద్యా సాగర్, మండలం బెజ్జోరా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ లో చేరారు. వీరికి అన్నపూర్ణమ్మ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. బీజేపీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మల్లన్న గారి మోహన్, నిమ్మల శ్రీనివాస్, మూలిగే మహిపాల్, నాగుల భూమన్న, వేణు, గంగాధర్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని అంతమందించాలి అహంకారాన్ని పారద్రోలాలి



### ముత్యాల సునీల్ కుమార్.

భీమ్‌గల్ ,నవంబర్13(సూర్య న్యూస్)భీమ్‌గల్ మండలం దేవున్ పల్లి,బాబానగర్, లింగాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి అహంకారాన్ని పారద్రోలాలనిపిలుపునిచ్చారు. సేవ చేస్తూ ప్రేమతో ప్రజల మధ్య ఉంటున్న తనకు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ భీమ కల్పిస్తాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ భీమ కల్పిస్తాం అని తెలిపారు.గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.

రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 అందిస్తామని తెలిపారు.

వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4000 రూపాయలు అందిస్తామని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.

ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మరియు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు.

టిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

### విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

కమ్మర్పల్లి నవంబర్13 (సూర్యన్యూస్) నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన మృతుడు సామ గంగాధర్ వయస్సు 57 అనే రైతు తన పొలం నుండి వడ్లను ట్రాక్టర్ సహాయంతో కళ్ళం స్థలానికి తొలగించే సమయంలో కళ్ళం దగ్గర ట్రాక్టర్ వెనకాల ఉన్న ట్రాలీని మారుతి అనే డ్రైవర్ పైనకు లేపడంతో 11 కె విద్యుత్ తీగలకు ట్రాలీకి తగిలి షాక్ రావడంతో మారుతి కింద పడిపోవడం చూసి మృతుడు గంగాధర్ ట్రాక్టర్ బందు చేయడానికి ప్రయత్నించగా షాక్ తగలడంతో అతను అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఫలితం లేకుండా పోయింది అప్పటికే అతను మృతి చెందడం జరిగింది. తీవ్ర శోకసంద్రంలో అంత్యక్రియలు ముగించడం జరిగింది.మృతుడి భార్య అమృత దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభంఅయినట్లుగా కమ్మర్పల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు..



# డెంటిస్ట్ కెరీర్ కు ఉన్నత మార్గాలు...

సమాజంలో దంత సమస్యలు పెరుగుతున్న కొద్దీ... ప్రస్తుతం డెంటిస్ట్ (దంత వైద్యం) కెరీర్.. జనరల్ సర్జన్‌లకు ఏమాత్రం తీసిపోకుండా సాగుతోంది. %దీుఐజఓ్తుు%దీంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ (బీడీఎస్) కోర్సులో చేరాలనుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దంత సమస్యలు పెరగడం, డిమాండ్‌కు సరిపడా డెంటిస్టులు అందుబాటులో లేకపోవడంతో బీడీఎస్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో.. డెంటిస్ట్‌గా మారేందుకు అందుబాటులో ఉన్న కోర్సులు.. ప్రవేశాలు.. ఉన్నత విద్య.. దంత వైద్య రంగంలో కెరీర్ స్కోప్‌పై స్పెషల్ ఫోకస్...

బైపీసీ విద్యార్థులు నీట్ ద్వారా బీడీఎస్ కోర్సులో చేరొచ్చు. బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్(బీడీఎస్) కోర్సును పూర్తి చేసినవారు దంత సంబంధిత వ్యాధులకు చికిత్సలను అందిస్తారు. వీరిని డెంటిస్ట్‌లుగా వ్యవహరిస్తారు. డెంటిస్ట్‌లు దంతవ్యాధుల నుంచి సంరక్షణ, దంత క్షయం, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల సమస్యలు, దంతాల సర్దుబాటు, కృత్రిమ దంతాలు అమర్చడం వంటి సేవలు అందిస్తారు.

**బీడీఎస్ :**


కోర్సు వ్యవధి ఐదేళ్లు. ఇందులో ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. నాలుగేళ్ల కోర్సు తర్వాత ఇంటర్న్‌షిప్ ప్రారంభమవుతుంది. ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులు హౌస్ సర్జన్‌గా పనిచేయాల్సి ఉంటుంది. ఈ దశలో కాలేజీకి అనుబంధంగా ఉన్న లేదా నిర్దేశించిన హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్ పర్యవేక్షణలో విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకుంటారు. హౌస్ సర్జన్సీలో మూడు నెలలుపాటు గ్రామీణ ప్రాంతాల్లోని శాటిలైట్ క్లినిక్స్‌లో పని చేయాల్సి ఉంటుంది.

**బోధించే అంశాలు..**

అనాటమీ, హ్యూమన్ ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్, డెంటల్ అనాటమీ, ఎంబ్రియాలజీ అండ్ ఓరల్ హిస్టాలజీ, జనరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, డెంటల్ మెటీరియల్స్, జనరల్ అండ్ డెంటల్ ఫార్మాకాలజీ అండ్ థెరపెటిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ తదితర సబ్జెక్టులను బోధిస్తారు.

**ఇంటర్న్‌షిప్ :**

ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పంటి సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లను కలుస్తారు. తద్వారా ఒక వ్యాధికి సంబంధించి అకడెమిక్‌గా నేర్చుకున్న విషయాలు, లక్షణాలను వాస్తవ పరిస్థితుల్లో గుర్తించడం, సదరు వ్యాధికి గురైన రోగులకు సీనియర్లు అందిస్తున్న చికిత్స తీరును పరిశీలించడం ద్వారా పూర్తిస్థాయి డెంటిస్ట్‌కు కావాల్సిన సామర్థ్యాలను అలవరచుకుంటారు. బీడీఎస్ తర్వాత ఉన్నత విద్య పరంగా మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు అందుబాటులో ఉంది.




**ఎండీఎస్ :**

బీడీఎస్ పూర్తి చేసిన వారు మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు చదివేందుకు అర్హులు. ఇందులో పలు స్పెషలైజేషన్స ఉంటాయి. అవి.. ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడోంటిక్స్, పెరిడోడెంటిక్స్ అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్రీ, ఆర్థోడెంటిక్స్ అండ్ డెంటో ఫేషియల్ ఆర్థోపెడిక్స్, పరియోడెంటిక్స్, ఓరల్ అండ్ మ్యాక్సిల్లోఫేషియల్ సర్జరీ తదితరాలు. ఎండీఎస్ తర్వాత ఆసక్తి ఉంటే పీహెచ్‌డీ కూడా చేయొచ్చు.

**ప్రవేశాలు :**

దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)–యూజీలో సత్తా చాటడం ద్వారా బీడీఎస్ కోర్సులో ప్రవేశాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్(ఎన్‌బీఈ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)–పీజీలో ప్రతిభ చూపి ఎండీఎస్ కోర్సులో ప్రవేశించొచ్చు.




**కెరీర్ అవకాశాలు..**

బీడీఎస్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్/హౌస్ స్టాఫ్‌గా కెరీర్ ప్రారంభించొచ్చు. తర్వాత అర్హత, అనుభవం ఆధారంగా.. సీనియర్ డాక్టర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్/రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ) వంటి హోదాలు పొందొచ్చు. ప్రభుత్వ రంగానికి సంబంధించి పీహెచ్‌సీ, జనరల్ హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, జిల్లా ఆస్పత్రుల్లో డెంటల్ సర్జన్‌గా కెరీర్ ప్రారంభమవుతుంది. అనుభవం, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఉంటాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోని మెడికల్ సర్వీసెస్‌లో కూడా డెంటిస్ట్‌లు అవకాశాలు సొంతంచేసుకోవచ్చు. దీంతోపాటు సొంతంగా ప్రాక్టీస్‌ను ప్రారంభించొచ్చు. మెడికల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, పరిశోధన సంస్థల్లో అవకాశాలు ఉంటాయి. టీచింగ్‌పై ఆసక్తి ఉన్నవారు బోధనా రంగంలో స్థిరపడొచ్చు. మెడికల్ కాలేజ్/ఇన్‌స్టిట్యూట్‌లలో క్లినికల్ అసిస్టెంట్/క్లినికల్ ట్యూటర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు.

**నైపుణ్యత ఉండాలి...**

నైపుణ్యతపైనే దంత వైద్యుల కెరీర్ ఆధారపడి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు కోర్సులో చేరిన తొలిరోజు నుంచే థియరీతోపాటు క్లినికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టిపెట్టాలి. సబ్జెక్ట్‌పై పట్టు పెంచుకోవాలి. తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నైపుణ్యతను పెంచుకోవడమే ధ్యేయంగా క్లినికల్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.



ఇంటర్నషిప్‌లో నిరంతరం వార్డుల్లో పర్యటించి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లను పరిశీలించాలి. తద్వారా క్లినికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. నైపుణ్యత అలవడుతుంది. వృత్తిలో భాగంగా రోగులతో మాట్లాడటం, వారిలో నమ్మకం కలిగించడం ప్రధానం. కాబట్టి విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి. డెంటిస్ట్‌గా రాణించాలంటే ఎండీఎస్ కోర్సు చేయడం తప్పనిసరి.

**ఈ స్కిల్స్ తప్పనిసరి :**

సేవా దృక్పథం, ఓర్పు, ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత
దృఢ చిత్తంతో వ్యవహరించగలగడం
నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం
కమ్యూనికేషన్ స్కిల్స్
కష్టపడే మనస్తత్వం
కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి

# తరం మారుతున్నది...
# స్వరం మారుతున్నది

సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ (సీఎస్‌డీఎస్) అనే దిల్లీ సంస్థ జర్మనీకి చెందిన కొన్రాడ్ అడెన్యూర్ స్టిఫ్టంగ్‌తో కలిసి 19 రాష్ట్రాల్లో ఓ అధ్యయనం చేసింది. దీని కోసం పల్లెలు, పట్టణాలు, నగరాల్లోని 19 నుంచి 34 ఏండ్ల లోపు వయసున్న 6,122 మందిని 80 ప్రశ్నలడిగి సమాధానాలు సేకరించారు. యువత ఆలోచనలు.. ఆశయాలు.. ఆందోళనలు పేరుతో నివేదిక వివరాల్ని వెల్లడించారు. ఇందులో 38 శాతం యువత భారత్‌లో పూర్తిగా స్వేచ్ఛాయుత ఆధునిక సమాజం రావాలని కోరుకుంటుండగా.. 37 శాతం మంది భారతీయ సంప్రదాయానికి ఓటేశారు. మిగతావారు ఎటూ తేల్చుకోలేకపోయారు. వీటితో పాటు మరెన్నో ఆసక్తి కరమైన అభిప్రాయాలను యువత వెల్లడించారు. అవేంటో తెలుసుకుందాం...

మొహమాటాల పరదాలు తొలగుతున్నాయి. సిగ్గు, బిడియం చిన్నబోతున్నాయి.. ప్రేమ.. పెండ్లి.. రాజకీయం.. టాపిక్ ఏదైనా కుండ బద్దలు కొట్టి మరీ తమ మనసులోని భావాలను స్వేచ్ఛగా వెల్లడిస్తున్నారు యువత. పోలింగ్ బూత్‌కి వెళ్ళి ఓటేయాలంటే బద్ధకించే వారు సైతం రాజకీయాలపై లోతైన విశ్లేషణలు చేస్తున్నారు. మాటలు తూటాల్లా ఉన్నా.. చేతలు సూటిగా ఉన్నా.. ఆధునికతపై మోజు పడుతున్నా... సంప్రదాయాల్నీ వదలట్లేదు.. స్మార్ట్‌ఫోన్లతో నిత్యం దోస్తీ చేసేవారే పెద్దల మాటల్నీ గౌరవిస్తాం అంటున్నారు... పార్టీల్లో.. పబ్బుల్లో హుషారుగా గెంతులేసేవారు మొత్తానికి మేం చెప్పిందే చేస్తాం... చేసేదే చెబుతాం అంటున్నారు. మన కుర్రజనం మనస్తత్వం మారుతోంది. 'సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్' దేశవ్యాప్తంగా చేసిన అధ్యయనంలో ఈ వివరాలన్నీ వెల్లడయ్యాయి.

**నిర్ణయాల్లో కచ్చితత్వం** :మహానగరంలోని ఓ షాపింగ్ మాల్. జీన్స్ ప్యాంట్, మోడ్రన్ టాప్‌లో ఆధునికతకు అచ్చమైన ప్రతిరూపంలా ఉన్న ఓ అమ్మాయి సందడి చేస్తోంది. ప్రేమ, పెండ్లి, సహజీవనంపై నీ అభిప్రాయమేంటని సర్వే ప్రతినిధులు అడిగారు. ప్రేమ పెండ్లి తప్పు కాదంది. అమ్మాయి, అబ్బాయికి నచ్చితే సహజీవనంలో తప్పేంటని నిలదీసింది. తాను మాత్రం పేరెంట్స్ చూసిన అబ్బాయినే పెండ్లాడతానని కచ్చితంగా చెప్పేసింది. నాకెలాంటి భర్త కావాలో నాకన్నా అమ్మానాన్నలకే ఎక్కువ తెలుసన్నది ఆ అమ్మాయి నమ్మకం. ఇలా నగరాల్లో పుట్టి పెరిగినా పెద్దల మాటకు విలువ ఇచ్చే వారున్నారు. పల్లెటూరు పోరగాళ్లైనా పాశ్చాత్య పోకడలు పోయే వారికి కొదవేం లేదు. సంప్రదాయం, ఆధునికతల సంగతి అటుంచితే పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఈ తరానికి తమకేం కావాలో స్పష్టంగా తెలుసు. 'ఏడెనిమి దేండ్ల కిందట ఇలాంటి పరిస్థితి లేదు. రాజకీయం, సహజీవనం వంటి కొన్ని విషయాల్లో యూత్ నోరు విప్పడానికే ఇష్టపడేవారు కాదు. ఇప్పుడు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు' అంటారు అధ్యయనంలో కీలక పాత్ర పోషించిన వారు.

**సూటిగా చెబుతున్నారు** : యువతకి ఇష్టమైన ప్రేమ, పెండ్లి, సరదాలు... ఇలాంటి వాటిపైనే కాదు రిజర్వేషన్ల ఎత్తివేత, ఇతర మతాల మనోభావాల్ని దెబ్బతీసే సినిమాలపై నిషేధం, కులాంతర వివాహాల్లాంటి వివాదాస్పద అంశాలపైనా ఈ సారి యువత నిర్భ యంగా, పరిణతితో కూడిన అభిప్రాయాలు వెల్లడించారు. సహజీవ నంలాంటి విషయాల్లో అయితే బిడియం వదిలి తాము చెప్పదల చుకున్నదేదో సూటిగా చెప్పేశారు. సామాజిక మాధ్యమాలు, మీడియా, సమాజంపై అవగాహన పెరగడం, పుట్టిపెరిగిన వాతావరణం... ఈ మార్పునకు కారణాలెన్నో.



**ఆశావహ దృక్పథంతో** : యువత మొదట్నుంచీ రాజకీయాలకు దూరం. ఓటు వేయాలంటే బద్ధకం. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాల్లో ఈ పరిస్థితి తీవ్రం. కొద్దికాలంగా పరిస్థితి మారుతోంది. కాలేజీ కుర్రకారు సైతం రాజకీయాల్ని బాగానే ఒంట పట్టించుకుంటున్నారు. రాజకీయ వ్యవస్థ అవినీతిమయం అయిందనే మాట చెబుతూనే మార్పు ఆరంభమైందనే ఆశావాహ దృక్పథంతో ఉన్నారు. ఈ సర్వేలో 51 శాతం మంది తాము దేశ, రాష్ట్ర రాజకీయాల్ని బాగా గమనిస్తామని సెలవిచ్చారు.గతం కన్నా ఇది 16 శాతం ఎక్కువ. హోమో సెక్సు వాలిటీ, మత్తు పదార్థాల వాడకంపైనా నిస్సంకోచంగా మాట కలిపారు.

**మనమూ ఓ అడుగు వేద్దాం...**

ఎవరికి మాత్రం ఆనందంగా వుండాలని వుండదు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. అయితే ఆ ఆనందం కేవలం మన వరికే పరిమితం చేసుకుంటే సరిపోదు. మన స్నేహభావాన్ని, ప్రేమని మన కుటుంబం వరకే పరిమితం చేయకుండా మన చుట్టూ వున్న సమాజాన్ని కూడా మనలో ఓ భాగం చేసుకుని ఎలా ఆహ్వానిద్దాం! అందరూ బాగుండాలి అందరూ బాగుండాలని అనుకుంటేనే మనమూ ఎప్పటికీ బాగుంటామనేది గుర్తు పెట్టుకోవాలి.

- మన దగ్గర ఏముంటే దానినే మిగతా వారికి పంచగలం. మన కుటుంబం, మన సమాజం ఆనందంగా ఒకే వ్యవస్థలా ఉండాలంటే.. ఇవి రెండూ మనకు సంభంధిచినవే అనే భావన మనలో ఉండాలి.
- మనందరం జీవితంలో ఎన్నో సందర్భాలలో ఇబ్బందులు ఎదుర్కొంటాం. అలాగే భావోద్వేగాలకు లోనవుతాం. ఆవేశంతో ఆ సమయాలలో మనం మాట్లాడే మాటలు కానీ, మనం చేసినటువంటి చేష్టలు గానీ సరియైనవి కావని తరువాత మనస్తాపం చెందుతూ ఉంటాం.
- మనం మన మనసునూ, ఆలోచనలనూ, భావాలనూ ఎలా నిగ్రహించవచ్చు అనేది తెలుసుకోవాలి. పిల్లలకు, యువతకు నేర్పించాలి. దీనితో పాటే కోపాన్ని ప్రతికూల భావోద్వేగాలను ఎలా అధిగమించాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడే ఎలా వదిలించుకోవచ్చు అనేది కూడా తెలుసుకోవాలి.
- ఆవేశంలో క్షణికమైన నిర్ణయాలు కాకుండా పరిస్థితులకు అనుగుణంగా సరియైన నిర్ణయాలు తీసుకునే శక్తి యుక్తులను సమకూర్చుకోవాలి.
- ప్రేమోద్వాగాలను ఎల్లప్పుడూ తాజాదనంతో, జీవిత కాలం ఉంచుతూ, క్షణికమైన భావోద్వేగాలకు లోను కాని విధంగా జీవితాన్ని హాయిగా ఆనందకరంగా అందరితోనూ గడపాలి.
- ఒత్తిడిని ఎలా ఆధిగమించగలమో తెలుసుకొంటే మనం పరిసర పరిస్థితులను సరిగ్గా అర్థం చేసుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న వారితో ఎలా మెలగాలో, వారిని ఎలా గౌరవించాలో తెలుసుకోగలం. దీంతో ఎదుటి వారు మనకూ గౌరవమర్యాదలు ఇస్తారు.

# మాకు ప్రజలే బాస్...

## బి.ఆర్.ఎస్ పార్టీ లో కొనసాగుతున్న చేరికల పర్వం...



ఇందూరు, అక్టోబర్ 13 (సూర్య న్యూస్)నిజామాబాద్ అభివృద్ధి కి ఆకర్షితులవుతున్న వివిధ పార్టీల నాయకులు..సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరుతున్న నాయకులు.. ఎమ్మెల్యే శ్రీ గణేష్ బిగాల సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన నాగారం గౌడ సంఘం అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్

ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో ఎల్లమ్మగుట్ట లోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.

.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన వారు:-

1)ముక్కెర శ్రీనివాస్ నాగారం గౌడ సంఘం అధ్యక్షులు
2)కుమ్మరి బాలయ్య బిజెపి నాయకులు
3)పాలకొండ శ్రీధర్ బిజెపి నాయకులు
4). ప్రమీల కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు
5)రాగల రేఖ 39వ డివిజన్ మహిళ నాయకురాలు

ఈ కార్యక్రమంలో వెల్డింగ్ నారాయణ,ధర్మపురి,మల్లేష్ యాదవ్,అక్బర్ హుస్సేన్,నిచెంగు కృష్ణ, దీల్లోడ్ ఆకాష్,తుమ్మ నాగభుషణం,భారీ,శ్రీనివాస్ గౌడ్,కస్తూరి గంగ రాజు,పుంద్ర నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సువిధ'లో వచ్చే దరఖాస్తులను సకాలంలో అనుమతులు జారీ చేయాలి

## అదనపు సీ.ఈ.ఓ లోకేష్



నిజామాబాద్, నవంబర్ 13 (సూర్య న్యూస్) ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం సువిధ యాప్ ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల అదనపు సీ.ఈ.ఓ లోకేష్ సూచించారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లతో ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించి కీలక సూచనలు చేశారు. సువిధ యాప్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేసేలా చొరవ చూపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1429 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా సి-విజిల్ యాప్ లో వచ్చే ఫిర్యాదుల పైనా సత్వరమే స్పందించాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, మద్యం, నగదు పంపిణీ వంటి చర్యలకు పాల్దినట్లు నిర్ధారణ అయినా వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 15 న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖరారు కానున్నందున, తదుపరి ప్రక్రియలను యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు అన్నివిధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అన్నారు. ముఖ్యంగా అభ్యర్థుల పేర్లు, వారికి గుర్తుల కేటాయింపులు, కమిషనింగ్ తదితర ప్రక్రియల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 18 న ఈ.వీ.ఎం ల రెండవ విడత ర్యాండమైజెషన్ పూర్తి చేసుకోవాలని, అలాగే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజెషన్ ను కూడా చేపట్టాలని అన్నారు. జూమ్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఈ.డీ.ఎం కార్తిక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది శ్రీనివాస్, పవన్ , రషీద్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.





**గెలుపు ఓటములు నిర్ణయించేది ప్రజలే..**

**కార్పొరేటర్ గా గెలవాలేని వ్యక్తి తో డిబేట్ అవసరమా అని మా నాయకులు ప్రశ్నిస్తున్నారు..**

**గుడి పేరు చెప్పి రాజకీయాలు చేయను.**

**కుల మతాల మధ్య చిచ్చు పెట్టి గెలవాలని మీరు చూస్తున్నారు...**

**నేను చేసిన అభివృద్దే విమర్శకుల కు సమాధానం..**

**డిబేట్ లకు అనుమతి లేదని పోలిసులు నోటిసులు ఇచ్చారు.**

**ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేస్తాం...**

నిజామాబాద్, నవంబర్-13(సూర్య న్యూస్) నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యలయం లో ప్రెస్ మీట్ నిర్వహించారు.లిఈ సమావేశంలో ఎమ్మెల్యే ,బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ ఆదేశాలతో ప్రజల ఆశీర్వాదం తో 4వ సారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను.2009 ఎం. పి. గా 2014,2018,2023 లో ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నాను.నాలుగు సార్లు ఆరోగ్యకరమైన రాజకీయాలు చేసాను తప్ప నేను చేసిన అభివృద్ధి గురించి చెప్పాను తప్ప ఎదుటి పార్టీ నాయకుల పేరు కూడా నేను తీయలేదు.బి.జె.పి పార్టీ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి గత కొద్ది రోజుల నుండి అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని ప్రతి రోజు సవాల్ చేస్తే నేను కూడా సిద్ధం అని చెప్పిన.ఆయన చర్చ మిని ట్యాంక్ బండ్ దగ్గర, వైకుంఠదామం దగ్గర లేక ఐటి హాబ్ దగ్గర పెడితే మేము చేసిన అభివృద్ధి కూడా ఆయనకు కనిపించేది.గుడి దగ్గర చర్చకు రా అని సవాల్ చేశారు.నేను గుడి కట్టించిన బడి కట్టించిన కానీ నేను గుడి దగ్గర రాజకీయాలు చేసే వ్యక్తిని కాదు.నిన్న రాత్రి పోలీసులు డిబేట్ లకు అనుమతి లేదని శాంతి భద్రతల సమస్యలు వస్తాయని నోటీసులు ఇచ్చారు.నిజామాబాద్ నగరం శాంతి యుతంగా ఉండటమే నా మొదటి కర్తవ్యం పోలీసుల సూచన మేరకు డిబేట్ ని రద్దు చేసి ప్రెస్ మీట్ కి వచ్చాము.2014 ,2018 ఎన్నికలలో మేము చేసి అభివృద్ధి పనుల డిజైన్ లను కారపత్రాల్లో వేస్తే అవి రంగుల బొమ్మలు అని హేళన చేశారు.ప్రస్తుతం అవి నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలందరి కి అందుబాటులో ఉన్న విషయం మీ అందరికి తెలుసు.మేము చేసిన అభివృద్ధి మా ఎన్నికల కరపత్రాలలో ఉంది.మీకు చేతనైతే అభివృద్ధి చేయండి.ఐటి హాబ్ తీసకవచ్చి ఉద్యోగాలు ఇవ్వండి.మినీ ట్యాంక్ బండ్ కట్టండి.ఇంకా ఏదైనా అభివృద్ధి చేయండి కానీ అవగాహన రాహిత్యం తో విమర్శలు చేయకూడదు.నేను ప్రజలకు జవాబుదారిగా ఉంటాను.నన్ను గెలిపించింది వారే ప్రజలే నా బాస్.నిజామాబాద్ నగరం లో హైదరాబాద్ తరహాలో మినీ ట్యాంక్ బండ్ నిర్మించాము.తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా మున్సిపల్ భవనాన్ని నిర్మించాము.హైదరాబాద్ మహా ప్రస్థానం కంటే ధీటుగా వైకుంఠదామలు నిర్మించాము.మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 24 గం.లు మంచి నీరు ఇస్తాము.ప్రతి ఇంటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్లు ఉచితంగా ఇస్తాము.గతం లో కుల మతాల మధ్య చిచ్చు పెట్టి తప్పుడు ఆరోపణలు చేసి మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని చూసారు.కానీ రెండు సార్లు మున్సిపల్ కార్పోరేషన్ లో రెండు సార్లు గులాబీ జెండా ఎగురవేశాము.

మరొక సారి కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన విదంగా బుద్ధి చెప్పాలి.

రాష్ట్రం లో ఒక పార్టీ నిజామాబాద్ నగరం వేరే పార్టీ ఎమ్మెల్యే ఉంటే గతం లో నిజామాబాద్ నగరం అభివృద్ధి జరగలేదని మీరు ఒకసారి గుర్తు చేసుకోవాలి.

ప్రజాస్వామ్యం లో స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు మీ అందరికి ఉంది.

నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి కోసం, సంక్షేమం కొనసాగింపు కోసం మరొకసారి కారు గుర్తుకి ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీ ని గెలిపించాలని ప్రజలందరికీ కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత ,నుడ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,బి.ఆర్.ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్, సత్య ప్రకాష్,సిర్ప రాజు,యెనుగందుల మురళి,ధర్మపురి,అక్బర్ హుస్సేన్, రాజేంద్రప్రసాద్,అంబాదాస్,మాదని శ్రీధర్,%=ా% నర్సింహ, గోపరి లక్ష్మణ్,కొవూరి జగన్,గంగమని,కరిపే రాజు,భారీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు....



రుద్రూరు ,నవంబర్ 13 (సూర్యా న్యూస్)వర్ని మండలంలోని ఎస్.ఎన్.పురం వర్ని నేమాని నాగమణి వీర్రాజు (బుజ్జి ) దంపతులు, ఎస్.ఎన్ పురం గ్రామ యువకులు సోమవారం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవిందర్ రెడ్డి, ఆయన సతీమణి మంజుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి గెలుపుకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాసరావు, గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్, సీనియర్ నాయకులు మైలారం భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు బాణోత్ రమేష్, వర్ని మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, సొసైటి డైరెక్టర్ గంగప్ప, సీనియర్ కాంగ్రెస్ మోహినోద్దీన్, మాజీ వర్ని టౌన్ అధ్యక్షులు బారి, మండల కార్యదర్శి భీమశంకర్, జాకోరా మైనార్టీ గ్రామ అధ్యక్షులు బషీర్, మనవర్తి శ్రీనివాస్, అజయ్, చక్రధర్, దామినేని నాగేశ్వరరావు, ఏలేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.